ప్రజాశక్తి

శుక్రవారం 21 ఏప్రిల్ 2023 8 పేజీలు



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

పండ్లు అందజేస్తున్న దృశ్యం

పిల్లలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రంజాన్ పండుగ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం లోని భవిత వికలాంగుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సేమియాలు, బిస్కెట్లు, అరటి పండ్లు, తదితరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ గడికోట్ సుధీర్, సొసైటీ అధ్యక్షుడు యస్దాని బాషా మాట్లాడుతూ ఇంతవరకు దాతల సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. ఈ రంజాన్ మాసం పండుగ సందర్భంగా సొంత నిధులతో ఈ కార్యక్రమం పిల్లలకు చేస్తున్నామన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యాశాఖ అధికారి ఎంఇఒ దిలీప్ కుమార్ మాట్లాడుతూ పిల్లల కోసం రంజాన్ పండుగ సందర్భంగా సేమియాలు పంపిణీ చేయడం చాలా సంతోషం కరంగా ఉందని తెలిపారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జువలదిన్నె గ్రామంలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరిగి కరపత్రం అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బోగోలు మండలం 107వ రోజు జరుపుకున్నామని, ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని, జువ్వలదిన్నె గ్రామంలో ఫిషింగ్ హార్బర్‌కు వేలకోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఫిషింగ్ హార్బర్ ప్రారంభమైన తర్వాత యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, మేకల శ్రీను, గండూరి శ్రీను, తోటపల్లి సాగర్, నాయబ్ రసూల్, పెండ్లి వెంకటేశ్వర్లు, మద్దిబోయిన శేఖర్‌యాదవ్, నాయకులు గోవిందు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గురుచరణ్ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు వడ్డి వెంకటేష్, సంతోషం గురువారం భవాని ఎడ్యుక్షనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి వరుసగా ఆదరణ కేంద్రానికి సహాయాన్ని అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చెంచురెడ్డి, రాఘవ, వెంకటేశ్వర్లు, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పోల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు భేష్

ప్రజాశక్తి-ముత్తుకూరు

అదాని కష్ణపట్నం పోర్టు అగ్ని మాపక సిబ్బంది సేవలను సిఒఓ సంజయ్ కొత్త కొనియాడారు. 79వ జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఆదాని కష్ణపట్నం పోర్టులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కష్ణపట్నం పోర్ట్ సీ ఓ ఓ సంజయ్ కొత్త పాల్గొని ప్రసంగించారు. అదాని కష్ణపట్నం పోర్టు అగ్నిమాపక సిబ్బంది సేవలు అద్భుతంగా పనిచేస్తుందని వారి సేవలను కొని యాడారు. ముందుగా వారోత్సవ సందర్భ ంగా నిర్వహించిన కార్యక్రమాలు సంబం ధించి ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని తెలుసుకు న్నారు. అనంతరం ఆదాని కష్ణపట్నం పోర్టు ఫైర్ సిబ్బంది లైవ్‌లో చేసినటువంటి కార్యక్రమాలను తిలకించారు. వంటశాలలో ఏర్పడే అగ్ని ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలి. గ్యాస్ పైప్ లైన్లు పెట్రోల్ బంకులు వంటి వాటిలో ఏర్పడే అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కొనాలి. భవనాల్లో ఏర్పడే అగ్ని ప్రమాదాల నుంచి ప్రజలను సురక్షితంగా ఎలా కాపాడగలాలి వంటి కార్యక్రమాలను ఆదాని కష్టపడి ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిలను ప్రదర్శించారు. వారోత్సవ సందర్భంగా అదాని కష్ణపట్నం పోర్ట్ లోని వివిధ విభాగాల్లో అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలను

ముత్తుకూరులో

నిర్వహించడం జరిగిందని అలాగే పోర్టు పరిసర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుకొని సంఘటనలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదాని కష్ణపట్నం పోర్ట్ అగ్నిమాపక సిబ్బందికి ఈ సందర్భంగా ప్రతిభ చూపిన వారికి బహుమ తులను అందించారు. కార్యక్రమ ంలో పోర్టు అగ్నిమాపక సిబ్బంది హెడ్ రవీంద్రనాథ్ ,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్ ,సేఫ్టీ హెడ్ రామకష్ణ, మనోహర్ బాబు, వెంకటేశ్వర్లు, గంగా సతీష్, పి శ్రీనివాసులు రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అగ్నిమాపక వారోత్సవాలలో ముగింపు సందర్భంగా గురువారం ఆత్మకూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి.రమేష్ బాబు ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.రాజారెడ్డి, ఎఎస్ఆర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ టి.రమేష్ బాబు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అగ్నిమాపక శాఖ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారం రోజులు పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన పెంచుకోవాలని కోరారు. తదుపరి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఆత్మకూరులో

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఇందిరా నగర్లో అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమైన వృద్ధుడు ఇంగిళాల.ప్రాంచెజ్‌కు దాతలు విఆర్ఒ బాల కోటయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్ఇఆర్ లీలావతి, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, కె.మానస, కాటంరెడ్డి.విష్ణువర్ధన్‌రెడ్డిల సహకారంతో గురువారం రూ.5వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, 8హ్యూమన్ రైట్స్ దాసరి.బాలక్రిష్ణ, వార్డు వాలంటీర్ కాగొళ్ళ రామదుర్గ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

ప్రధాని మోడీని గద్దె దింపుతాం

ముత్తుకూరులో

ప్రజాశక్తి-ముత్తుకూరు

మండలంలోని పిడతా పోలూరు పంచాయతీలోని పల్లి పాడు దిన్నే గిరిజన కాలనీ ఊరు హరిజన వాడలో సిపిఎం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కమిటీ సభ్యులు నక్కా శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజలపై భారాలను తగ్గించాలని, మత కలహాలను వ్యతిరేకించాలని, అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించడం లేదన్నారు. పెండింగ్లో ఉన్న ప్యాకేజీని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సీనియర్ నాయకులు నక్కరాధయ్య, చెంచాడు రవి, షేక్ మస్తాన్, యానాదయ్య, బ్రహ్మదేవి మోహన్ రావు పాల్గొన్నారు.

కోవూరు

పట్టణంలోని నేతాజీ నగర్, గుంటకట్ట, వరకు ప్రచార భేరి కార్యక్రమం కొనసాగింది. ప్రచార జాతను ఉద్దేశించి చేతివత్తుదారుల సంఘం రాష్ట్ర బాధ్యులు గుంజి దయాకర్ మాట్లాడుతూ భారతదేశం గుజరాత్ కార్పొరేట్ చేతుల్లోకి మోడీ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజల ఆస్తులు అమ్మేస్తున్నారన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో

కోవూరులో

నిరుద్యోగం తారాస్థాయికి చేరిందన్నారు. అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ శ్రమ దోచుకుని కార్మిక చట్టాలు మార్పు చేశారన్నారు. విభజన హామీలు అమలు చేయలేదన్నారు. వందే భారత్ రైలు, విమానం ఛార్జీకి సమానంగా ఉన్నాయన్నారు.జనరల్ బోగీలకు దిక్కు లేదన్నారు.కార్యక్రమంలో నాయకులు శేషయ్య, రమేష్, పెద్దబ్బయ్య, మోహన్, విజయ్, సురేష్, మస్తానయ్య, హరి, సుబ్రహ్మణ్యం, భాస్కర్, కాలేషా, చిన్నమ్మ, రత్నమ్మ,పెంచలమ్మ పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని విరువూరు, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, జి కొండారెడ్డిపల్లి, సచివాలయాల్లో గురు వారం కందుకూరు డిఎల్‌డిఒ పద్మజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. సచివాలయానికి వచ్చే ప్రజలపై సచివాలయ సిబ్బంది గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని వారికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కోరారు. సమయపా లనలో ప్రతి ఉద్యోగి సచివాల యాలకు హాజరుకావాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆత్మకూరు పట్టణంలోని శివాలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి చంద్ర వెంకట సుబ్బా నాయుడు, మండల నాయకులు వల్లూరు వెంకట రమణారెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌస్ బాషా, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లవోలు జయకర్, వడ్లమూడి వజ్రమ్మ, మైనారిటీ నాయకులు షేక్ మీరా మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో డెంగీ విజృంభణ

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని గాలిదిబ్బల గిరిజన కాలనీలో విజృంభిస్తున్న డెంగీతో గిరిజనులు భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారు. గతనెల రోజుల నుండి ప్రతి ఇంట్లో డెంగి ఫీవర్ రావడంతో దిక్కుతోచని స్థితిలో గిరిజనులు కొట్టుమిట్టాడుతున్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అనేకమంది చికిత్స పొందుతూ గ్రామంలోని స్థితిగతులపై ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఆ గ్రామంలోకి వెళ్లాలంటే హడలుతున్నారు. కలుషిత నీరు, పారిశుధ్య లోపం కారణంగా మా గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని తెలియజేశారు. అక్షర జ్ఞానం లేని తమకు జీవన స్థితిగతులపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంపై తమ గ్రామంలో డెంగీ అధిక ప్రభావం చూపిందని వారంటున్నారు.

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 8/2021

బిట్వీన్:
శ్రీమతి రేవాటి వెంకటలక్ష్మి ...వాది
అండ్
శ్రీ నల్లారేడ్డి పద్మనాభరెడ్డి ...ప్రతివాది
టు: ప్రతివాది:
నల్లారేడ్డి పద్మనాభరెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి, వయస్సు 53, వ్యాపారం, డో.నెం. 27-14-18/2, కొమరదాస్ కెనాల్ రోడ్, నెహ్రూపేట, శివరావుపేట, భీమవరం, ప॥గో॥జిల్లా, ప్రస్తుతం మహాలక్ష్మి టెంపుల్, చాకలివీధి, నెల్లూరు, నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికు శ్రీ కోర్టు వారు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సంగతులు తెలియజేయు నిమిత్తం ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ సదరు ప్రతివాది బుద్ధిపూర్వకంగా Avoid చేయుచున్నందున, శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. మీకు ఒ.ఎస్.నెం. 8/2021రు దావాలోనూ ఏవైనా అక్షేపణలు ఉన్నఎడల **ది.10-05-2023 వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించడం జరుగునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 10-05-2023

ఆత్కూరి సత్యనారాయణ
కొవ్వూరు, వాది తరపు అడ్వకేట్, కొవ్వూరు.
31-03-23. సెల్: 98498 47197

అధికార పార్టీ అండదండలతో భూ కబ్జా

అడ్డుకోకపోతే ఆందోళనలు చేపడుతాం సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

గిరిజనులకు చెందిన సిజెఎఫ్ భూములను టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం, జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిన ప్పటికీ ఆ భూములలో కొంత భాగాన్ని స్థానిక శాసనసభ్యులు, కార్పొరేటర్లు చెప్పారని,మరి కొంత మంది తమ ఇష్టానుసారంగా ఆక్రమణలకు పాల్పడు తున్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి ఈ ఆక్రమణలను అడ్డుకోకపోతే సిపిఎం నగర కమిటీ అడ్డుకొని తీరుతుందని నాయకులు ప్రకటించారు. గురువారం సిపిఎం నగర కార్యదర్శి కత్తిశ్రీనివాసులు, స్థానిక సిపిఎం కమిటీ సభ్యుల బృందం నగర నియోజకవర్గం, 54వ డివిజన్ ప్రాంతం జనార్ధన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ ప్రాంతాల మధ్యలోని గిరిజనులకు చెందిన సిజెఎఫ్ భూమి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం

కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజనులకు చెందిన సిజెఎఫ్ భూములు టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం , జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం ఇళ్లస్థ లాలు లేనటువంటి లబ్ధిదారులకు నివాస స్థలాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సేకరించిం దన్నారు. వీటన్నింటిలో పేదలకు ఇళ్ల స్థలాలుగా లే అవుట్లు వేసి పంపిణీ చేస్తామని, టిడ్కోఇళ్లు నిర్మాణాల పేరుతో అపార్టుమెంట్లు నిర్మించడం వంటివి చేస్తామని, అందుకు అవసర నిమిత్తం సేకరించిన భూమిని నేడు కొంత మంది భూకబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలతో మరి కొంత మంది ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేసేందుకు శంకుస్థాపనలు సైతం చేశారన్నారు. పలురకాల కుల సంఘాల పేరుతో భవన నిర్మాణాలు సైతం జరుగుతున్నాయన్నారు. స్థానిక శాసనసభ్యులు చెప్పారని, అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు చెప్పారని, మరి కొంత మంది తమ ఇష్టానుసారంగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రభుత్వం భూమి సేకరించిన సమయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం, జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొనే నాటికీ ప్రస్తుతం భూ కబ్జాదారులు ఆక్రమిస్తున్న ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాల, పార్కు నిర్మిస్తామని ప్రస్తుత శాసనసభ్యులు ప్రకటించారన్నారు. ఆ ప్రకటన మాటలకు మాత్రమే పరిమితమై పోయిం దన్నారు.ఇప్పటికై జిల్లా అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుంచి కాపాడి ప్రజల ప్రయోజనార్థం గతంలో ప్రకటించిన విధంగా పార్కు , ప్రభుత్వ వైద్యశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు స్పందించని పక్షంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ భూమి ఆక్రమణ కాకుండా కాపాడు కొనేందుకు ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, నక్కా వెంకటేశ్వర్లు, బయ్యపురెడ్డి, సమ్మివుల్లా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు: నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గహాలను లబ్ధిదారులకు అందజ ేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోని జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు లే అవుట్ల నిర్మాణ పనులు, అభివద్ధి పనులను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రెయిన్లు, రోడ్లు, పచ్చదనం వంటి మౌలిక సదుపాయాల పనులు నెల రోజుల లోపు కాంట్రాక్టర్లు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశం చారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్.ఈ సంపత్ కుమార్, డి.ఈ చంద్రయ్య, హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ దయాకర్, అధికారులు వార్డు సచివాలయ కార్య దర్శులు పాల్గొన్నారు.

నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల అమలు నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు సూచించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి స్పందన, జాతీయ రహదారుల భూసేకరణ, రీసర్వే, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశు సంవర్ధకశాఖ, హౌసింగ్, వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలు, పురోగతి పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్ట హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ వికాస్ మర్మత్, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, డి.ఆర్.డి.ఎ.,డ్వామా, మెప్మా, ఎపిఎంఐపి పీడీ లు, సాంబశివారెడ్డి, వెంకట్రావు, రవీంద్ర, శ్రీనివా సులు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, ఆర్.డబ్ల్యూ. ఎస్., పంచాయతీ రాజ్, ఎస్పీడిసిఎల్ ఎస్ఈ లు రంగవరప్రసాద్, అశోక్ కుమార్, వెంకటసుబ్బయ్య, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ జెడిలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, సి.పి.ఓ ఎస్. రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్,

మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల్లో చేపడుతున్న రీసర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. మొదటి ఫేజ్ కింద చేపట్టిన రీ సర్వే ప్రక్రియ లో రాళ్ళ నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి బియాండ్ ఎస్.ఎల్.ఎ కు వెళ్లకుండా నిర్దిష్ట గడువులోగా సంతప్తికరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖను సమీక్షిస్తూ ఈ సంవత్సరం చిరుధాన్యాలు సాగుపై దష్టి పెట్టాలి అని అన్నారు. సిహెచ్సి గ్రూపులకు వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించి ఆర్బికే స్థాయిలో రైతులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న పాల వెల్లువ కింద నమోదైన రైతులకు ప్రాధాన్యతతో చేయూత పథకం కింద పాడి పశువులు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ లు మొదటి ఫేజ్ కింద మంజూరు అయిన వాటిని నిర్ధేశించిన గడువు నాటికి పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేసేలా వివిధ స్టేజిలో ఉన్న గహ నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని, స్టేజి వారీగా పురోగతి ఉండాలన్నారు. గహ నిర్మాణ లబ్ధిదారులకు పొదుపు సంఘాల ద్వారా అదనపు రుణం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జగనన్న కాలనీలలో తాగు నీటి వసతి, విద్యుత్తు కనెక్షన్స్, అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.

ముస్లిముల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం నగరంలోని అనిల్ గార్డెన్స్ లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని, ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించడంతో పాటు వారికి ముఖ్యమంత్రి ఎంతో తోడ్పాటునందిస్తు న్నారన్నారు. కఠోరమైన ఉపవాస దీక్ష చేసే ముస్లిం కుటుంబాల గౌరవార్థం ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంద న్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కనకదుర్గా భవాని, ఆర్డిఓ మలోల, తాసిల్దార్ నిర్మలానంద బాబా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్ని విధాల సహకరిస్తా..

ప్రజాశక్తి-అల్లూరు: గిరిజనుల అభివృద్ధికి అన్ని విధాల పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ చైర్మన్, వైసిపి మండల ఎస్‌టిసెల్ నాయకుడు దాసరి పోలయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని నల్లచకట్ట వద్ద రాచగిరి వెంకమ్మ(63) అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది 2024 నుండి మండలంలో ఏ గిరిజనుడు చనిపోయినా కావలి ఎంఎల్ఎ సహకారంతో రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందిస్తామని తెలియజేశారు. ఇటుక బట్టీలు, గొర్రెలు, గేదెల వద్దకు పిల్లలను పంపి వారి జీవితాలను నాశనం చేయొద్దని అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో చేర్పించి వారికి పూలబాట వేయాలన్నారు.

ఫోటో రైట్ అప్ అల్లూరు1: బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్టీ సెల్ నాయకుడు

విధుల్లో నిబద్ధత పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. స్థానిక 54/1 లంగర్ తోట, 54/-3 బర్మా షెల్ గుంట వార్డు సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని నోటీసు బోర్డు, హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని, సచివాలయ కార్యదర్శులు ప్రజలకు పనివేలలో అందుబాటులో ఉండాలని సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ సూచించారు.సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, వేసవికాలపు నీటి ఎద్దడిని దష్టిలో ఉంచుకుని శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, నగరంలో అన్ని ప్రాంతాల్లో అన్ని వీధి దీపాలు వెలిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు: నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషిచేయాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్థానిక 42, 48 డివిజనుల సచివాల యాలలో శానిటేషన్ సిబ్బంది హాజరు రికార్డులను కమిషనర్ పరిశీలించారు. సెలవులలో ఉన్న సిబ్బంది నుండి విధులకు హాజరు కాని కారణము

వివరణ తీసుకోవా లని అధికారులను కమిషనర్ ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక బోడిగాడి తోట డంపింగ్ యార్డులో చెత్త సేకరణ, తరలింపు వాహనాలకు సంభందించిన రికార్డులను పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో వాహనాల ద్వారా డోర్ టు డోర్ తడి, పొడి చెత్త సేకరణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పర్యవేక్షించారు.స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రెయిను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నివారణా చర్యల్లో భాగంగా అన్ని డ్రైను కాలువల్లో ఆయిల్ బాల్స్ పిచికారీ చేయాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ పనులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ అందజేసిన చెత్త బుట్టలలో తడి, పొడి చెత్తను విడిగా తీసి ఉంచాలని, రీ సైక్లింగ్ విధానానికి ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ కోరారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని వెహికల్ షెడ్డును కమిషనర్ సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగ అధికారులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

'ఆక్స్‌ఫర్డ్'లో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక బిఆర్ ఆక్సఫర్డ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు గురువారం నిర్వహించారు. ముస్లిం విద్యార్థులు ఖీర్, ఖర్జూరం తెచ్చి తోటి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులు వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మౌలానా రియాజ్ విద్యార్థులతో ప్రార్థన చేయించి ఈద్ ముబారక్ తెలిపారు. 'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థి సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. విద్యార్థులంతా సోదరభావంతో మెలగాలని సూచించారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ జి బాలభాస్కర్ ,కళాశాల డైరెక్టర్ జి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ ఎం రామారావు, పి మల్లికార్జున ఉన్నారు.

దళిత యువకుడిపై దాడి హేయం

ప్రజాశక్తి -కందుకూరు : పెత్తందారుల చెతిలో గాయపడి కందుకూరు ఉప్పు చెరువులో తన మామ ఇంటి వద్ద నడవలేని స్థితిలో ఉన్న పోంతగాని మాల్యాద్రిని గురువారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు పరామర్శించి వివరాలు అడిగి తెలుసు కొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ లింగసముద్రం మండలం, మెదర్ మీట్ల పాలెం గ్రామనికి చెందిన పోంతగాని మాల్యాద్రి పై అదే గ్రామనికి చెందిన పెత్తందారు క్షురపాటి విజయ బాస్కర్ రావు కూలి పినకి కావలికి బైక్‌పై వెళ్ళుతున్న మాల్యాద్రిని రాజువారి చింతల పాలెం వద్ద అపి కులం పేరుతో దూషించి దాడి చేశారన్నారు. అకారణంగా దళితునిపై దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధితుడికి న్యాయం చేయడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, రిటైర్డ్ వార్డన్ బివి వెంకటేశ్వర్లు, రాళ్ళపాడు పరిరక్షణ రైతు క్షులి సంఘం కార్యదర్శి యం సుబాన్, అనందరావు ఉన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని ఉలవపాడు గ్రామ సచివాలయం1 పరిధిలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచనతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురువారం నిర్వహించారు. సర్పంచ్, సచివాలయ మహిళా కన్వీనర్ మాణికల నాగలక్ష్మి, మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, మండల పార్టీ అధ్యక్షులు వెలిచెర్ల చంద్రశేఖర్, ఎంపిటిసి వాకా రాధా మాధవి, పట్టణ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి కష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ మహంకాళి భీమయ్య , పార్టీ నాయకులు కోటు కోటిలింగం అమ్మనబోలు బ్రహ్మయ్య, దార్ల కోటేశ్వరరావు , భీమనాధుని రఘురెడ్డి , గహసారథులు పులిం కోటిరెడ్డి , సయ్యద్ అభిబ్ , పాకల శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

గ్రామస్తుల ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విశ్రాంత ఉద్యోగిపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టా రు. మండలంలోని కోవెరపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస ర్ (హెచ్డబ్ల్యూఒ) గంగపట్నం వెంకట శివయ్య తన భూమిని అదే గ్రామానికి చెందిన గంగప ట్నం మురళి, శేఖర్‌లకు లీజు కు ఇచ్చారు. ఈ మేరకు లీజు దారులు పొలంలో పిల్లివెసర, జనుము సాగు చేపట్టారు. అయితే అదే గ్రామానికి చెందిన నటరాజు లీజు ఎక్కువ ఇస్తాన ని చెప్పడంతో వెంకట శివయ్య మురళి, శేఖర్లకు కాకుండా భూమిని నటరాజుకు లీజుకు ఇచ్చారు. దాంతో గొడవ జరిగింది. గతంలోనే ఆ విశ్రాంత ఉద్యోగి భూములు లీజకిచ్చే విషయంలో గొడవలు జరిగాయంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు గ్రామంలో ఘర్షణలు జరుగుతున్నా యంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై మేరకు క ష్ణపట్నం సీఐ కె. వేమారెడ్డి విచారణ చేపట్టారు.

'పది' మూల్యాంకనం పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

పది పరీక్షా పత్రాల ముల్యాంకన ప్రక్రియను కలెక్టర్ ఎం.హరినారాయణన్ పరిశీలించారు. గురువారం పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10 ముల్యాంకనానికి సంబంధించిన వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవానిని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకనం ఈ నెల19 వ తేదీన ప్రారంభ మైందని 26వ తేదీ వరకు జరుగు తుందన్నారు. ఈ ముల్యాంకన ప్రక్రియలో 1200 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు. ఈ ఏడాది 2లక్షల 10 వేల పేపర్లు మూల్యాంకనకు వచ్చాయని తెలిపారు. ముల్యాంకన విధులకు హాజరైన ఉపాధ్యాయులకు త్రాగునీరు, టిఫిన్, భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులకు అనారోగ్య సమస్యలేమైన ఎదురైతే వెంటనే చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ముల్యాంకన కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, విద్యాశాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

మూల్యాంకనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పీజీ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం అంజిరెడ్డి, రిజిస్ట్రార్ వి.హరిబాబు ఆదేశాల మేరకు గురువారం కందుకూరు శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీ ఆవరణంలో ఫైనల్ ఇయర్ చదువుతున్న డిగ్రీ విద్యార్థులతో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అధికారులు ముఖాముఖి నిర్వహించారు. 2023 -2024 ఏడాదికి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న విద్యార్థులందరూ ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టిన పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అడ్మిషన్స్ పొంది విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి.సోమశేఖర్, విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజా మోహన్, కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, మాథ్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎల్ కష్ణ, శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజ్ రెస్పాండెంట్ సిహెచ్ రామకష్ణారావు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జి సోమశేఖర్ మాట్లాడుతూ అడ్మిషన్ల కోసం వెబ్‌సైట్‌లో ఈ నెల1 నుండి 11వ వరకు ఆన్‌లైన్‌లో పొంద వచ్చన్నారు. కందుకూరులోని శ్రీ ప్రతిభ డిగ్రీ కాలేజ్, శ్రీ వివేక డిగ్రీ కాలేజ్, టి.ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్, గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొనారు.

మాట్లాడుతున్న విశ్వవిద్యాలయం అధికారులు

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు

పట్టణంలోని కేసరి కుంట కాలనీలో ఉన్న అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. అగ్నిమాపక కేంద్రంలో సెమినార్, ఫైర్ సర్వీస్ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎం. గౌతమ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎం మాలకొండయ్య హాజరయ్యారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారి బి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక సిబ్బంది సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సురేషు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పొదలకూరు :అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేది నుంచి ప్రారంభమైన వారోత్సవాలు కార్యక్రమం గురువారం తో ముగిశాయి. ముగింపు సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ లో ఎస్ఐ విజయ వర కుమార్ ఆధ్వర్యంలో బహిరంగ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ విజయ వరకుమార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి పట్టణంలో పలు చోట్ల ముఖ్యంగా పెట్రోల్ బంక్ లు, గ్యాస్ గోడౌన్ లు, పాఠశాలలు, అపార్ట్మెంట్లు, సినిమాహాళ్లు, బస్టాండ్ లు, హెూటళ్ల వద్ద పలు మార్లు అవగాహన సదస్సులు నిర్వహిం చామన్నారు. అనంతరం పలు స్కూళ్ల విద్యార్థులకు ఫైర్ ఇంజన్ పని చేసే విధానం, ప్రమాద సమయాల్లో సిబ్బంది వ్యవహరించే తీరు గురించి డెమో చూపించారు. అనంతరం అగ్నిమాపక శాఖ కరపత్రాలను పంపిణీ చేశారు. ఫైర్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

కందుకూరులో...

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని రామాయపట్నం సచివాలయం పరిధిలోని నిమ్మచెట్టు దిబ్బ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఉదయం మంచు కురుస్తు న్నప్పుడు నుంచి భగభగ మండే ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి గడప తిరుగుతూ సిఎం జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వాళ్ల సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం జలజీవన్ మిషన్ (జేఎంఎం) కింద మం జూరైన 38 లక్షల రూపాయల వ్యయంతో (40)వేల లీటర్ల సామర్థ్యంతో ఇంటి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్‌ను ఎంఎల్ఎ ప్రారంభించారు. మండల ఎంపిపి, వాయల మస్తానమ్మ , వైఎస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, జడ్పిటిసి అరుణమ్మ, సర్పంచ్ రాసాని గోవింద్, ఎంపీటీసీ, ఉలవపాడు మండల జేసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, వెలిచర్ల చంద్రశేఖర్ ఉన్నారు.

30 నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 30వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆర్‌డిఒ మలోల పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్‌డిఒ కార్యాల యంలో బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై సంబంధింత శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష నిర్వహించారు. భక్తుల కాలక్షేపం కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర , ఆర్.డి.ఓ కు తెలిపారు. అనతరం వాల్ పోస్టర్‌ను ఆర్డిఓ, దేవస్థాన కమిటీ వారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ఏసీ శ్రీనివాసులురెడ్డి, ఆలయ ఈఓ గిరికష్ణ, ఎంపిడిఓ శైలేంద్ర కుమార్, దేవరపాలెం సర్పంచ్ అశోక్ రెడ్డి ఉన్నారు.

మోడీ సర్కారును గద్దె దించాల్సిందే..!

కొనసాగుతున్న వామపక్షాల ప్రచార భేరి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని 11వ డివిజన్లో సిపిఎం, సిపిఐ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, విభజన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందడాన్ని నిరసిస్తూ వామపక్షాలు ప్రచార భేరి చేపట్టాయి. గురువారం జరిగిన కార్యక్రమంలో సిపిఎం , సిపిఐ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్ట, నష్టాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వ పాలనలో ప్రధాని నరేంద్ర మోడి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ దేశ భవిష్యత్తును అంధకారంలో నెట్టివేస్తున్నారన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని, నాయకుడు నరేంద్ర మోడిని ఇంటికి సాగనంపాల్సిందేనన్నారు. డివిజన్లో పలు ప్రాంతాల్లో ఈ ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. సి.పి.ఎం, సి.పి.ఐ, సి.ఐ.టి.యు నాయకులు పి.సూర్య నారాయణ, టి.నారాయణ, శివకుమారి, ఆవుల. పెంచలయ్య, పసుపులేటి. మల్లికార్జున, బట్టేపాటి. వెంకటేశ్వర్లు, కర్తం. బాబు,కె. సుబ్బారావు,ఐ.శేషయ్య,కత్తి. చిన్న,పి.సురేష్, ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

గుడ్లూరులో...

ప్రజాశక్తి -గుడ్లూరు : అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్థానంలో మనుధర్మాన్ని అమలు చేస్తూ రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్న మోడీ ప్రభుత్వాన్ని తక్షణమే గద్దెదింపాలని సిపిఎం, సిపిఐ నేతలు జి వెంకటేశ్వర్లు, బూసి సురేష్ బాబు, జీవీబీ కుమార్ పిలుపునిచ్చారు.కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు మోడీని గద్దే దింపుదాం- దేశాన్ని రక్షించుకుందాం ప్రచార భేరి పేరుతో ప్రచారోద్యమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండలంలోని గుడ్లూరు, చేవూరు, నరసాపురం తదితర గ్రామాల్లో ప్రచార బేరి జీప్ జాతా పర్యటించింది. సిపిఎం గుడ్లూరు మండల సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, సిపిఎం గుడ్లూరు మండల శాఖా కార్యదర్శికొట్టే వెంకయ్య, దామా కష్ణయ్య, స్టాలిన్, ఎస్ విజయలక్ష్మి, కే మాలకొండయ్య, జంగాల గోపాల్, నూతలపాటి వెంకటేశ్వర్లు, ఇరువూరి బ్రహ్మయ్య ,పూసల పాలయ్య, గుడ్లూరు మండల ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి రాజేష్, టి ఓంకారం, బెడతం మాధవ, ఎస్‌కె షరీఫ్, సిపిఐ గుడ్లూరు మండల కార్యదర్శి జలదంకి రమణయ్య, నాయకులు కే. రామ్మూర్తి ,నత్త రామారావు, కె యలమంద, రాళ్లపాడు పరిరక్షణ రైతు కూలీ సంఘం నాయకులు ఎం. సుభాను పాల్గొన్నారు.

నెల్లూరు నగరంలోని 11వ డివిజన్‌లో...

ప్రజాశక్తి

శుక్రవారం 21- ఏప్రిల్ - 2023

'ఆనం' అనుచరులు గిలగిల..!

వైసిపి రాజకీయ చిత్రంలో దళితులు సమిధులుగా మిగులుతున్నారు. ఆపార్టీ నేతల మధ్య ఉన్న విభేదాలను చక్కబెట్టుకోలేక, దళిత ప్రజా ప్రతినిధులను నానా ఇబ్బందులు గురిచేస్తున్నారు. సమాజం అస్యహించుకునేలా వ్యవహార శైలీ సాగుతోంది. ఇటీవల ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు జెడ్‌పిటిసి కుర్చీలో మూత్రం పోసి అవమానించారు. తాజాగా వెంకటగిరి నియోజవర్గంలో రాపూరు ఎంపిపి కార్యాలయానికి తాళం వేసి దళిత మహిళలను ఇబ్బందులు పెట్టారు. వెంకట గిరిలో వైసిపి నేతలను ఆనం అభిమానుల పేరుతో నేదురుల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆయన వర్గీయులు అవమానాలకు గురిచేస్తున్నట్లు ఆపార్టీ నేతలే వాపోతున్నారు.

- వెంకటగిరిలో 'నేదురుమల్లి' కర్ర పెత్తనం
- అధికారులు, పార్టీ నేతల జులుం
- రాపూరు ఎంపిపికి తీవ్ర అనుమానం
- కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వెంకటగిరి నియోజకవర్గంలో ఆనం, నేదురుమల్లి వర్గీయుల మధ్య నువ్వా..నేనా అన్నట్లు వ్యవహారం సాగుతోంది. గత ఎన్నికల్లో తనకే టికెట్ వస్తుందని అప్పటి వరకు నియోజవర్గంలో కలియతిరిగిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని పక్కన పెట్టి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆనం రామనారాయణరెడ్డికి అవకాశం కల్పించారు. ఆయన ఎంఎల్‌ఎగా గెలవడంతో ఆనం, నేదురుమల్లి, టిడిపిలోని కొందరిని తనవైపు ఆనం తిప్పుకున్నారు. అధికారంలోని మూడేళ్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి ఎలాంటి ప్రాధాన్యత లేకుండా అంతా ఆనం నడిపించారు. వైసిపి నేతలంతా , వెంకటగిరి రాజాలు ఆనంకు మద్దతుగా నిలిచారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో ఆనం రామనారాయణరెడ్డి వైసిపి నుంచి బయటకొచ్చారు. ఆయనను పార్టీ నుంచి పక్కన పెట్టిన వెంటనే పార్టీ పగ్గాలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అప్పగించారు. ఇప్పుడు ఆయన వెంకటగిరికి అనధికార ఎంఎల్‌ఎగా కొనసాగుతున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు ఆనంకు కనీసం ఆహ్వానం లేదు. అక్కడ పనిచేసే అందరు అధికారులు ఇప్పుడు నేదుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సలాం చేస్తున్నట్లు విమర్శలున్నాయి. వైసిపి అధిష్టానం ఇదే చెప్పడంతో జిల్లా అధికారులతోపాటు, నియోజవర్గ, మండల అధికారులు అందరూ ఆయన సిఫార్సుల కోసం పైరవీలు చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఆనం రామనాయణరెడ్డి అనుకూలంగా ఉంటారని తెలిసిన అధికారులను బదిలీ చేశారు. ఉన్నవారు నేదురుమల్లితో సర్దుబాటు చేసుకొని అక్కడే ఉంటున్నారు. ఆపార్టీ నేతలు కొందరు ఆనంకు అనుకూలంగా ఉంటున్నా, బయటకు మాత్రం కనిపించడం లేదు. వైసిపిలో ఉంటూ, ఆనంకు అనుచరులుగా ఉంటున్న కొందరు నేతలను నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి టార్గెట్ చేశారని విమర్శలున్నాయి. వెంకటగిరి నియోకవర్గం సగం తిరుపతి, సగం నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. ఈ పరిణామాలు జరిగినప్పటి నుంచి ఆనం వెంకటగిరి వైపు కన్నెత్తి చూడలేదు. ఈ నేపథ్యంలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో హల్ చల్ చేస్తున్నట్లు సమాచారం. అభివృద్ధి మొత్తం కుంటుపడిపోయిందని అక్కడ ప్రజలు వాపోతున్నారు. ఆనం అభి మానులను అవమాన పాలు చేస్తున్నారని కొందరు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆనం రామనారాయణరెడ్డి

నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

ఎంపిపికు తీవ్ర అవమానం..!

వెంకటగిరి నియోజకర్గం రాపూరు ఎంపిపి ప్రసన్నకు తీవ్ర అవమానం చోటు చేసుకుంది. దళితురాలైన ప్రసన్న ఎంపిపిగా ఉన్నారు. గతంలో ఆనం రామనారాయణరెడ్డి ప్రోత్సాహంతో ఆమెకు అవకాశం దక్కింది. అప్పటి నుంచి పార్టీకి విధేయురాలుగా కొనసాగుతున్నారు. ఆనం పార్టీ నుంచి వెళ్లిపోయినా ఆమె తనపని తాను చేసుకుంటుంది. ఈ క్రమంలో ఆమె విశాంత్రి గదిని అక్కడ పనిచేసే ఎంపిడిఒ తాళాలు వేశారు. ఆమె అనం అనుచరురాలు అని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అధికారులను ప్రోత్సహించి, అవమానపరిచారని ప్రచారం సాగుతోంది. రాపూరు వెళ్లిన కలెక్టర్ హరినారాయణ్‌కు ఎంపిపి ఫిర్యాదు చేశారు. ఉన్నధికారులు పట్టించుకోకపోవడంతో దళిత మహిళ ఏంచేయాలో తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చిల్లకూరు జెడ్‌పిటిసి దళితుడైన మన్నెం శ్రీనివాసులు కూర్చోని ఉన్న కుర్చీలో వైసిపి నేత మూత్రం పోసి అవమాన పరిచారు. ఒకే పార్టీ అయినప్పటికీ దళితులను టార్గెట్ చేస్తూ, పెత్తందార్లు తమ ప్రాభవాన్ని నిలబెట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ఎంఎల్‌ఎను కాదని, వైసిపి పెద్దలు రాజ్యాంగేతర శక్తులను ప్రోత్సహిస్తున్నారని వెంకటగిరి వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఆపార్టీకి కొంత ఇబ్బందులు తెచ్చిపెట్టేలా కనిపిస్తున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి.

టిడిపి ఇఫ్తార్ విందు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రంజాన్‌ను పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో గురువారం ఆపార్టీ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జడ్ . శివప్రసాద్ ముఖ్య అథితులుగా హాజర య్యారు. తొలుత ఉపవాసం ఉన్నవారికి ఉపహారం అందిచారు. నాయకులు ముస్లిములతో కలిసి సమాజ్ చేశారు. విందులో పాల్గొన్నారు. రాజా నాయుడు, జెన్ని రమణయ్య, మామిడాల మధు, జాపర్ షరీఫ్, ఆసీఫ్, పాషా, హయాత్‌బాష , సాబీర్ ఖాన్ పాల్గొన్నారు.

భూసేకరణలో జాప్యం సరికాదు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ లో ఎటువంటి జాప్యంను సహించేదిలేదని కలెక్టర్ యం. హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ లో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు చెందిన భూసేకరణ పై ఇరిగేషన్ అధికారులు, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాజెక్టులకు చెందిన భూసేకరణ ప్రక్రియ పెండింగ్ లో ఉన్న కారణాలపై ఆరా తీశారు. కలెక్టర్‌మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే, ఆయా ప్రాంతాల రైతులతో అనుబంధం ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మనాథ్, తెలుగుగంగ ప్రాజెక్టు సి ఇ హరినారాయణ రెడ్డి, సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ వెంకట రమణా రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఇ కష్ణ మోహన్, ఎస్ డి సి లు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా గ్రంథాలయాలు

ప్రజాశక్తి -వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఐసిఎస్ఎస్ఆర్ సౌజన్యం తో గ్రంథాలయాలు డిజిటల్ సాంకేతిక ను ఉపయోగించి నైపణ్యాభివద్ధి కేంద్రాలుగా పరిణామం చెందడం అనే అంశం పై రెండు రోజుల సదస్సులో గురువారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సదస్సుకు విఎస్‌యు కావలి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా విసి సుందరవల్లి హాజరయ్యారు. విశ్రాంత ఆచార్యులు పుల్లారెడ్డి తన ముగింపు ఉపన్యాసంలో అంతర్జాలం లో లభించే సమాచార విశ్లేషణ ,భావ వ్యక్తీకరణ , జీవన , వ్యక్తిత్వ వికాసానికి కావాల్సిన నైపుణ్యాలు వంటి అంశాలపై వివరించారు. వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథ పాలకుడు సురేంద్ర బాబు, తమిళనాడు లోని అలగప్పా విశ్వ విద్యాలయ గ్రంథ పాలకుడు గణేశన్ పాల్గొన్నారు. విఎస్‌యు గ్రంథాలయ అధికారి డాక్టర్ సుధారాణి, సమన్వయ కర్త గా నిర్వహించారు.

వెంకటరత్నం నాయుడుకు నివాళి

ప్రజాశక్తి -పొదలకూరు :పట్టణంలోని రామ్ నగర్ సెంటర్ లో నువ్వుల వెంకటరత్నం నాయుడు విగ్రహం వద్ద గురువారం ఆయన 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాపూరు శాసన సభ్యుడిగా నువ్వుల చేసిన సేవలను స్మరించుకున్నారు. పేదలకు స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నువ్వుల వెంకట కష్ణ చైతన్య, నువ్వుల అభిమానులు పాల్గొన్నారు.

బిల్డర్ల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజల సొంత ఇంటి కలకు సార్ధకత చేకూర్చేందుకు నెల్లూరు బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో హోమ్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం నగరంలోని ప్రముఖ హోటల్లో వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగరంలోని ప్రముఖ బిల్డర్లందర సంయుక్తంగా గత ఏడాది క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే తరహా ఈ ఏడాది సైతం రెండవ సారి క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ ఫోను మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఔత్సాహికులు అందరు పాల్గొనవచ్చుని, ప్రవేశము ఉచితం , లక్కీ డిప్ ద్వారా సందర్శకులకు ఉచిత బహుమతులు అందజేయనున్నారు. ఈ అవకాశమును నెల్లూరు ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవలెనని

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

52 కేజీల గంజాయి, కారు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :ఖమ్మం జిల్లా నుంచి కావలికి గంజాయి తరలించి, అక్కడ నుంచి ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులైన 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి 52.200 కేజీల గంజాయి, 10 మొబైల్స్, మారుతి స్విఫ్ట్ డిజైర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ ఎన్‌పోర్సుమెంట్ బ్యూరో అధి కారులు, జిల్లా పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టి నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో విలేకర్ల సమావేశంలో ఎస్‌పి కె. తిరుమలేశ్వరరెడ్డి నిందితుల వివరాలు వెల్లడించారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సిబ్బంది, జిల్లా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కావలి ప్రాంతానికి చెందిన ఎస్‌ఈబి విభాగం చేపట్టిన తనిఖీల్లో గంజాయిని అక్రమంగా అమ్మకం దారులు రాఘవన్, అన్నపరెడ్డి సుమల త, దేవరకొండ శారదలుగా తేల్చారు. వీరిని విచారణ చేయగా ఖమ్మం జిల్లాకు చెందిన యు.బాల మురళీకృష్ణ,కె. సురేష్, ఎస్.సతీష్, బి.సాయితరుణ్ గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తిం చారు. అదే సమయంలో గంజాయి సరఫరాకు ఉపయోగించే మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును సీజ్ చేశారు. వీరితోపాటు గంజాయి వినియోగదారులైన దాసరి చైతన్య, వై.లక్ష్మిప్రవీణ్‌కుమార్, జి. శ్రీకాంత్,పి.ఎం శ్రీనివాసులను అదుపు లోకి తీసుకున్నారు. వీరందరి నుంచి 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాదీనం చేసుకున్న సొత్తును, గంజా యిని కోర్టుకు హాజరు పరచనున్నాట్లు ఎస్‌పి తెలిపారు. నింది తులను అదుపులోకి తీసుకొనేందుకు ప్రతిభను కనపరిచిన సిబ్బందిని ఆయన అభినందించారు. ఎస్ఈబి ఇన్‌ఛార్జి డి.హిమవతి, ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్‌పి ఎస్.రవికుమార్, ఎఎస్‌పి ఎస్. కృష్ణకిషోర్‌రెడ్డి, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, తూర్పు రాయలసీమ పట్టబద్రుల ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు ప్రకాశం జిల్లా మార్కాపురం పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు ను కలుసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరులో పట్టణ అధ్యక్షులు ధామ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏరియా వైద్యశాలలో 120 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో 50 మంది విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు అందజేశారు. టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని 600 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ జరిగింది. ఆరుగురు నిరుపేదలకు, చిరు వ్యాపారులకు, ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతోతోపుడు బండ్లు అందజేశారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ ఉన్నారు.

కందుకూరులో...

లింగసముద్రంలో...

చంద్రబాబుకు 'ఇంటూరి' శుభాకాంక్షలు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగా గురువారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన వేడుకల కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటూరి

ప్రజాశక్తి -లింగసముద్రం : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను లింగసముద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్‌ఛార్జి బొల్లినేని నాగేశ్వరరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్,బి. కొండపనాయుడు, గొర్రెపాటి సాంబయ్య,ఎన్ .నారాయణ,బచ్చు మాల్యాద్రి,బోడి సురేష్ ఉన్నారు.

చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

సీతారామపురంలో...

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం బస్టాండ్ కూడలిలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 73వ పుట్టినరోజు వేడుకలను మండల టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే చంద్రబాబు నాయుడు లక్ష్యమని వారు పేర్కొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, సీతారామపురం, పోలంగారిపల్లి సర్పంచులు కే. భాగ్యమ్మ, ఎం.వెంకట సుబ్బయ్య, మాజీ కన్వీనర్ వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, తురకా వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రమణయ్య, తెలుగు యువత నాయకులు ప్రవీణ్, సుమన్, ఏ.రఘురామయ్య, ఎ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసిన అనంతరం ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నేత చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే తిరిగి టిడిపి ప్రభుత్వం రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, మునగాల రంగారావు, లెనిన్, ఈదురు చెన్నయ్య, సిగకొల్లు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల కేంద్రంలో తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పుల్లయ్య నాయుడు, మాడుపూరు చంద్రబాబు, సురేష్, ఈశ్వర్ రెడ్డి, వినోద్ హర్ష సాయిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన 73 కిలోల భారీ కేకును టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్ కట్ చేశారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉంటూ 2024లో రాష్ట్ర

ఉదయగిరిలో...

ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల్లో ఎందుకు ఓడించామని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలవారు చంద్రబాబు ముఖ్యమంత్రి తోనే రాష్ట్రం అన్ని విధాల ముందుకి సాగుతుందన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ నియోజవర్గ అధ్యక్షులు మతకాల శ్రీనివాస్, మాజీఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, నరసింహులు, మా బాషా, ఓబుల్ రెడ్డి, ప్రభాకర్ రాజు, కృష్ణారెడ్డి, నరసింహరాజు, కాన్స జాషువా, పులి సంధాని, ఆబిద్, తిరుపతి, వెంగయ్య, జల్సా శివకృష్ణ పాల్గొన్నారు.

వరికుంటపాడులో...

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డి పల్లి సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త అభివృద్ధికి చిరునామాగా నిలిచిన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడవాలంటే ఇలాంటి నాయకుల అవసరమని తెలిపారు. మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎఎంసి చైర్మన్ టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చంద్ర వెంకయ్యనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ యాదవ్, ఎర్రగూటి మాలకొండారెడ్డి వెంగళరావు, వెంగయ్య, లాబాను, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు బోగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్‌బాబు, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, కాంద్రా రఘురామ నాయుడు, పొట్టేళ్ల హరిబాబు, పుట్టా సుబ్బారావు, గద్దె కొండయ్య, ధన్యాసి శ్రీధర్, నాటకారని రంగయ్య, చల్లా క్రాంతి, హాజరత్ నాయుడు, కరిపి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండ బిట్రగుంట పంచాయతీ పాత బిట్రగుంటలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు పార్లమెంటరీ సభ్యులు రావి విజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో కేకును కట్‌చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, బాపిరెడ్డి, రామకృష్ణ, నాగేశ్వరరావు, రమణయ్య, ప్రసన్న, రమణయ్య, మాల్యాద్రి, చంద్రయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో...

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా గురువారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణ, రూరల్ మండలాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేరింతలతో నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, తటవర్తి వాసు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, దావులూరు దేవకుమార్, ఆత్మకూరు నాగరాజు, పోతుగంటి అలేఖ్య, ద్రోణాదుల వాసంతి, అమర జ్యోతి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, ఉప్పుటూరు బాలగురు స్వామి, మంచాల ప్రసాద్, కమ్మిశెట్టి వెంకటరమణయ్య, కావేటి చిన్నకోటయ్య ఆవుల రామక్రిష్ణ, బూచి రవియాదవ్, కోసూరు వెంకటేశ్వర్లు, అమీర్‌ఖాన్, హనీఫ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూరులో వెలిసి ఉన్న వెంకటేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందపడకల హాస్పిటల్‌లో కేక్ కటింగ్, రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, ఆత్మకూర్ టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగు యువత నాయకులు పిడికిడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాగభూషణమ్మ, పద్మావతమ్మ, నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాదాల మస్తాన్‌నాయుడు, మద్దినేని నారాయణ, మాజీ కౌన్సిలర్ పద్మావతమ్మ, గోరి షబ్బీర్, మారుతి నాయుడు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-సంగం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను గురువారం మండల నాయకులు నిర్వహిం చారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం కేక్ కటింగ్ చేసి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంగం గవర్నమెంట్ హాస్పిటల్‌లో బ్రెడ్ అరటిపండులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి జడపల్లి దయాకర్ గౌడ్, ఆత్మకూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరపాట్టి మంజులనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మెట్టు విజయకృష్ణ రెడ్డి, ఉక్కల శ్రీనివాసులు, కల్లూరి కృష్ణ, ఖాదర్ బాషా, గడ్డం హాజరత్ రెడ్డి, మారెళ్ల శ్రీనివాసులు, రసూల్, కోరిమెల్ల శ్రీనివాస్ చౌదరి, జాజుల కష్ణయ్య, మర్రిపాడు మధు, కాకు వెంకటేశ్వర్లుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా రోగులకు పండ్లను పంపిణీ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో బీద గిరిధర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వైద్యులు రవి, నాయకులు రామిశెట్టి కృష్ణ చైతన్య, బుల్లా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, కావలి కృష్ణ, షేక్ నజీర్ భాషా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అధినాయకుడి పుట్టినరోజును పండగలా జరుపుకున్నారు. భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను నెల్లూరులో ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, పట్టాభి రామిరెడ్డి ,నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాజా నాయుడు, జన్ని రమణయ్య పాల్గొన్నారు.

405మందితో మెగా రక్తదాన శిబిరం

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినోవత్సం సందర్భంగా గురువారం స్థానిక నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నేతృత్వంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. నియోజవర్గం నుంచి భారీగా యువత తరలొచ్చారు. శిబిరానికి సుమారు 750 మంది రక్తదాతలు తరలి వచ్చారు. ఊహించని స్థాయిలో రక్తదాన శిబిరానికి తరలొచ్చారు. పరిమిత ఏర్పాట్లు కారణంగా 405 మంది రక్తదానం చేశారు. మిగిలిన వారికి సమయం లేకపోవడంతో మిగలిపోయారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నేతలు ఆనం వెంకటరమణారెడ్డి, వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, సుబ్బారావుతోపాటు నియోజకవర్గం నుండి భారీగా యువత కదిలొచ్చారు. జనంతో రూరల్ ఎంఎల్ ఎ కార్యాయలం నిండిపోయింది. సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నుంచి కాకుండా జిల్లా వ్యాప్తంగా రక్త దాతలు తరలి వచ్చారని, ఇదే స్ఫూర్తితో చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు.

సామాన్యుడి సంక్షేమమే సిఎం లక్ష్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో సామాన్యుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చుంచులూరు సచివాలయం పరిధిలోని చుంచులూరు, కొత్తపల్లి, రాజుపాళెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. ఎంఎల్‌ఎ పర్యటనలో భాగంగా కొత్తపల్లి గ్రామస్తులు 20 సంవత్సరాలుగా తాము విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నామని, అనేక ప్రభుత్వాలు మారినా తమ సమస్య తీరలేదని ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఆయన వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను, వారికి సంక్షేమ పథకాలను అందించేందుకు బృహత్తర ఆశయంతో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారని, అవి ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయని తెలిపారు. రాజుపాలెంలో ఎంపి నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఒక్కో సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.10 కోట్ల నుండి రూ.18 కోట్ల వరకు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందచేసి వారి ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. గ్రామంలో పలువురు రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వేదికగా జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ రెవెన్యూ సమస్యలను తెలుపుకుని పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, జెసిఎస్, కన్వీనర్ మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చామంచయ, ప్రసాద్, వైసిపి నాయకులు ఇందూరు నర్సారెడ్డి, రాజా, మీరావలి, ప్రతాప్‌రెడ్డి రామ్మోహన్‌రెడ్డి, గంగినేని రవీంద్రబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

గ్రామాల్లో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

'గడప గడపకు మన ప్రభుత్వం' రివ్యూ సమావేశాలలో పలు సమస్యలు పరిష్కరించడం వల్ల ఆయా గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. గురువారం మండలంలోని బోయిళ్లచిరువెళ్లలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడారు. గ్రామంలో 367 సమస్యలు నమోదు కాగా 270 వివిధ శాఖల సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రోగ్రాం కింద 6 పనులకు గానూ రూ.20 లక్షలు మంజూరయ్యాయని, వీటిలో 4 పనులు పూర్తి దశలో ఉన్నాయని, మిగిలిన 2పనులు త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. సమావేశంలో సర్పంచ్ బోలిగర్ల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ లక్ష్మీ నరసింహం, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి, వైసిపి నాయకులు రత్నాకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ షేక్ షఫీ, విఆర్‌ఒ, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న పేదలకు "మీకోసం" స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో గురువారం చికెన్‌బిర్యాని ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం కట్టా.బాలరాజు జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు సి.ఇ.ఒ.అకర్మన్ టెక్నాలజీస్ అమెరికా కట్టా.నోయల్, కోడలు స్వర్ణలత సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. మీకోసం సేవా సంస్థగౌరవ సలహాదారులు మాలకొండా రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులలకు కట్టా.బాలరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు నోయల్ సహకారంతో మీకోసం టీమ్ సభ్యులు పేదలకు చికెన్ బిర్యాని అందించడం చాలా సంతోషమన్నారు. కాలనీ వాసులు పరిసరాలను పరిశుభ్రంగా వుంచి వారిని కూడపరిశుభ్రంగావుండాలని, ఉన్న దాంట్లోనే శుభ్రమైన ఆహారాన్ని తినాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ ఆవులమంద శ్రీనివాసులు, సెక్రటరీ డానియేల్ బాబ్జీ పాల్గొన్నారు.

పెన్నానదిలో పొర్లుకట్ట ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం

సంగం ఆనకట్ట నుండి నెల్లూరు నగరానికి తాగునీటికి మహమ్మద్ అలీ, డిఇ మధు జెసిబి సహాయంతో పెన్నా నదిలోని నీటిని పొర్లుకట్ట వేసి నగరానికి తాగునీటిని వచ్చేటట్టుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి జలాశయం నుంచి 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని తెలపారు. ఈ నీటిని తాగునీటి తరలిస్తున్నామన్నారు. ముందు జాగ్రత్తలు బట్టి తాగునీటిని ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆయనవెంట సంఘం ఆనకట్ట జెఈ కృష్ణ తదితరులున్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని సంజీవరెడ్డినగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు రెండవ దశ పనులను గురువారం ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎపిఒ సుభాషిణి, ప్రధానోపాధ్యాయుడు, సచివాలయ సిబ్బంది, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

డిబిఎస్‌లో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి

స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో "మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్" సహకారంతో శుక్రవారం ప్రముఖ కంపెనీలు టెక్ మహేంద్ర, అసెంచార్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐసన్, బ్లూ స్టార్, పానసోనిక్ లాంటి 20కి పైగా కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుధీర్‌నాయుడు పేర్కొన్నారు. 2019, 2020, 2021, 2022, 2023 సంవత్సరాలు ఉత్తీర్ణులైన, ఫైనల్ పరీక్షలు రాసేవారు, టెన్త్, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, ఏదైనా డిగ్రీ అర్హతగా కలిగిన ప్రతి అభ్యర్థి హాజరు కావచ్చని తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తగిన సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడుతూ కళాశాలలో పెద్ద ఎత్తున జాబ్ మేళా జరుగుతుందని, అవకాశాన్ని అన్ని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు. కళాశాల ఎ.ఒ. జి.రమేష్ బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నాగకిషోర్, కళాశాల ఈ.ఈ.ఈ. హెచ్.ఒ.డి సుజల, డాక్టర్ శ్రీలత, జె.వెంకటేష్, ఎన్.వి.కిషోర్, చంద్ర శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామిశెట్టి సుధీర్‌నాయుడు

సంజీవని ఆరోగ్య రథం ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంజీవని ఆరోగ్య రథం వాహనాన్ని గురువారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఆసక్తికరంగా సంజీవనీ ఆరోగ్య రథం ద్వారా ఉచితంగా అందించే వైద్య సేవలను, వివిధ వైద్య పరీక్షల గురించి అడిగి తెలుసుకుని అభినందించారని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకుడు కాకర్ల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ ప్రకటన ద్వారా మట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకుంటూ తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరిస్తూ తమ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆరోగ్య సేవలను అందించడానికి సంజీవని ఆరోగ్య రథం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని రాబోయే 2024 ఎన్నికలలో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను ఎన్నుకోవాలని ఆయన కోరారు.

సంజీవని ఆరోగ్యరథం ప్రారంభిస్తున్న మాజీసిఎం చంద్రబాబునాయుడు

సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ మహేష్

సచివాయంలో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని నువ్వురుపాడు సచివాలయంలో గురువారం డిప్యూటీ కలెక్టర్ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికార్డులను ఆర్ఎస్‌సార్, డిఎల్‌ఆర్ 1 బి. అడంగల్‌లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టి స్పందన నవరత్నాలు రికార్డులను పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులను సచివాలయ ఉద్యోగుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులు సచివాలయ సిబ్బంది పనితీరు బాగుందని చెప్పడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ సూచించారు. బసినేనిపల్లి సచివాలయంలో గురువారం ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు, మూమెంట్ రిజిస్టర్ సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రతిఒక్క సచివాలయ సిబ్బంది పనివేళల్లో సచివాలయంలో అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందరూ అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించాలని, సచివాలయంలో సేవలను పెంచాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా నాలుగు అంశాలకు సంబంధించి ఎస్‌డిజి సర్వే సకాలంలో పూర్తి చేయించాలని, ఆయుష్మాన్ భారత్ పూర్తిచేసి పేదలకు వైద్య సదుపాయం కల్పించడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిములకు యుటిఎఫ్ భవన్‌లో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ రంజాన్ తోఫాను అందజేశారు. గతంలో రంజాన్ సందర్భంగా ముస్లిములకు రంజాన్ తోఫాను అందించేవారన్నారు. ఈ ఏడాది మండలంలోని 70 నిరుపేద ముస్లిం కుటుంబాలను గుర్తించి దాతల సహకారంతో రంజాన్ తోఫాను పంపిణీ చేశామని ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు, కార్యదర్శి, రహంతుల్లా, గౌస్‌బాషా తెలియజేశారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ యస్ధాని, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, యుటిఎఫ్ నాయకులు నాయబ్ భాషా, ఐద్వా నాయకురాలు ఖాసింబీ, రమణమ్మ, ఆరికట్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై మోడీని ఇంటికి సాగనంపాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలను సమాయత్తం చేస్తూ వారికి కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ నేడు బిజెపి పాలకులు మోడీ, అమిత్ షా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సమస్యలన్నింటినీ తమ అనుచరులైన అదాని, అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలపై భారాలు మోపుతున్నారని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారన్నారు. కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంటా లక్ష్మీపతి

'ఉపాధి' సిబ్బందితో ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులతో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ సమీక్ష నిర్వహించారు. మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి కల్పించే విధంగా అంచనాలు రూపొందించాలని, ప్రతిరోజు మండలంలో 3500 మంది కూలీలతో పనిచేయించే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధి హామీ మేట్లతో ఉపాధి కూలీలతో అవగాహన సమావేశాలు నిర్వహించి ఎక్కువమంది పనులను సద్వినియోగపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం రూ.257 నుండి రూ.272లకు రోజువారి వేతనాన్ని పెంపుదల చేసినందున ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించి ఎక్కువ వేతనం పొందే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. గ్రూపుల వారీగా పనులు విభజించి ముందుగా మార్కింగ్ ఇచ్చి ఉపాధి కూలీలు పనులు చేసేలాగా టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ చర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ సుహాసిని, ఇసి సువార్తయ్య, టిఎలు తదితులున్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్